ప్రజాశక్తి

శనివారం 21 డిసెంబర్ 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

కార్పొరేషన్‌లో దాహం కేకలు



టిడిపి, వైసిపి కార్పొరేటర్ల వాగ్వాదం

- వాడీవేడిగా గుంటూరు కౌన్సిల్ సమావేశం
- నిలదీసిన ప్రజా ప్రతినిధులు
- నీళ్లునిమిలిన అధికారులు
- టిడిపి, వైసిపి కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం
- ప్రొటోకాల్‌పై వైసిపి రగడ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరపాలక సంస్థ సాధారణ సమావేశం శుక్రవారం వాడీవేడిగా జరిగింది. 99 అంశాలతో సుదీర్ఘ ఏజెండాతో రూపొందించినా సాయంత్రం ఆరు గంటల వరకు కేవలం 25 అంశాలపై మాత్రమే చర్చ జరిగింది. దీంతో సమావేశాన్ని ఈనెల 28తేదీకి వాయిదా వేస్తున్నట్టు మేయర్ కావటి మనోహర్ నాయుడు ప్రకటించారు.



మేయర్ మనోహర్ నాయుడు

సమావేశం ప్రారంభం నుంచి చివరి వరకు కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రశ్నలతో అధికారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికారులు నీళ్ల నమిలారు. తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు వంటి ప్రాథమిక అంశాలపై అధికారుల నిర్లక్ష్యాన్ని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పుపట్టారు. రోజుకు ఇద్దరిని సస్పెండ్ చేస్తే మిగతా అధికారులు, సిబ్బంది దారికొస్తారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు సూచించారు. తన ప్రశ్నలకు అధికారులు తూతూమంత్రంగా సమాధానాలు చెబుతున్నారని ఎమ్మెల్యే గళ్లా మాధవి విమర్శించారు. నగరంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ధ్వజమెత్తారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా వ్యాపారులకు నష్టం లేకుండా చూడాలన్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం కోరారు. అనధికారిక కుళాయిలు తొలగించడం కంటే వారికి ఫైన్ వేసి కొనసాగించాలని ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ కోరారు. ప్రొటోకాల్ పాటించడం లేదని వైసిపి కార్పొరేటర్లు పెద్ద రగడ సృష్టించారు. మహిళా కార్పొరేటర్లుకు తగిన వసతులు లేవని, సరైనభోజనం కూడా పెట్టడంలేదని జనసేన కార్పొరేటర్ ఎ.కనకదుర్గ నిరసన తెలిపారు. గత కౌన్సిల్ సమావేశంలో తీర్మానాలను ఎందుకు అమలు చేయలేదని కార్పొరేటర్లు నిలదీశారు. కార్పొరేటర్ల ప్రతిపాదనలకు విలువ ఇవ్వడం లేదన్నారు.

నీటి ఎద్దడిపై సుదీర్ఘచర్చ



తొలుత ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ గుంటూరులో 45 రోజుల్లో మూడు సార్లు నీటి సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. అవసరాల మేరకు 20 ఎంఎల్‌డి నీటి కొరత ఉందన్నారు. నీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం పేరుతో నీటి సరఫరాను నిలిపిస్తే ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ప్రత్యామ్నాయంగా జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ డ్రెయినేజి

2లో



అమిత్ షా వ్యాఖ్యలపై కౌన్సిల్‌లో నిరసన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాజ్యసభలో అంబేద్కర్‌పై కేంద్రహోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం గుంటూరు కౌన్సిల్‌లో వైసిపి కార్పొరేటర్లు నిరసన తెలిపారు. కార్పొరేటర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది. ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, కార్పొరేటర్లు మహబూబ్, అచ్చాల వెంకటరెడ్డి, రోషన్, ఈచంపాటి ఆచారి తదితరులు నిరసనలో పాల్గొని అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించారు.

రైతు వ్యతిరేక విధానాలపై 23న నిరసన

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వ్యవసాయ ఉత్పత్తులను కార్పొరేట్ కంపెనీల పరం చేసేందుకు 'నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్' పేరుతో కేంద్ర ప్రభుత్వం చేసిన నూతన చట్టాన్ని వ్యతిరేకిస్తూ, ఇతర రైతు సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘాల సమితి దేశవ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు, శంకర్‌విలాస్ సెంటర్‌లో చట్టం ప్రతులను సోమవారం దహనం చేయనున్నట్లు ఆయా సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలోని పిఎల్ రావు భవన్‌లో అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం జరిగింది.

2లో

దేశంలోని వైవిధ్యాన్ని కాపాడుకుందాం

మైనార్టీ హక్కులు, మతసామరస్య దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు



అష్ఫఖుల్లాఖాన్, పండిత్ రాంప్రసాద్ బిస్మిల్‌కు నివాళి అర్పిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, సిఎస్ఆర్ ప్రసాద్ తదితరులు

భారత దేశంలోని భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంప్రదాయాలతో కూడిన భిన్నత్వంలో ఏకత్వాన్ని కాడుపాడుకోవాల్సిన అవసరం ఉందని వక్తలు ఉద్ఘాటించారు. మైనార్టీ హక్కుల దినోత్సవం, మతసామరస్య దినోత్సవం సందర్భంగా లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ఆవాజ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో చర్చాగోష్టిని శుక్రవారం నిర్వహించారు. చర్చాగోష్టికి అవాజ్ రాష్ట్ర రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎంఎ చిష్టీ సమన్వయకర్తగా వ్యవహరించారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులైన అష్ఫకుల్లఖాన్, పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ 77వ వర్ధంతి సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎస్.హనుమంత్‌రెడ్డి, జెవివి నాయకులు ప్రొఫెసర్ వేణుగోపాలరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మైనార్టీ హక్కులు- రక్షణ అనే అంశంపై విరసం నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ ప్రసంగించారు. భారతదేశంలో భిన్న మతాలు, సంప్రదాయలతో కలిసి మెలిసి జీవిస్తున్న వైవిధ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మైనారిటీల హక్కులను కేవలం మైనార్టీలే కాకుండా మెజార్టీల ప్రోత్సాహంతో సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మతసామరస్యం ఆవశ్యకత అనే అంశంపై లౌకిక

2లో



ఓవరాల్ ఛాంప్ ఈస్ట్ ట్రాఫిక్ సిఐ జట్టు

ముగిసిన పోలీసుల వార్షిక క్రీడా పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పోలీసులకు క్రీడా పోటీల ముగింపు వేడుకలు శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగాయి. బహుమతి ప్రదానోత్సవంలో గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపారి మాట్లాడుతూ నిత్యం విధుల నిర్వహణలో సతమతయ్యే పోలీసులకు మానసిక ఉల్లాసం, ఉపశమనంతో పాటు ఆట విడుపుగా జిల్లా వార్షిక క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్‌పి

2లో

ఎన్ స్పేస్ టెక్ ద్వారా మరో బుల్లి ఉపగ్రహం

ప్రజాశక్తి-తెనాలిరూరల్



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న పే లోడ్ SwetchaSAT-VO

గతంలో లక్ష్య సాట్ పేరుతో చిన్న ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపించిన ఎన్ స్పేస్ టెక్ ఫౌండర్ దివ్య మరో అంతరిక్ష ప్రయోగానికి సిద్ధమయ్యారు. పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తమ సంస్థ రూపొందించిన మరో ఉపగ్రహం పేలోడ్ (SwetchaSAT-VO)ను శ్రీహరికోట షార్ నుంచి ప్రయోగించనున్నట్లు ఎన్ స్పేస్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ కొత్తమాసు సాయిదివ్య తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గంగానమ్మపేట కెటిడి జువెలరీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్లకు వివరాలు వెల్లడించారు. డిసెంబరు చివరి వారంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) యొక్క పిఎస్ఎల్వి ఆర్బిటాల్ ఎక్స్పరిమెంటల్ మాడ్యూల్ (POEM-4)తో అల్ట్రా హై ఫ్రీక్వెన్సీ(UHF) కమ్యూనికేషన్ పే లోడ్‌ను ప్రయోగించనున్నామని తెలిపారు. భారతదేశం యొక్క స్వదేశీ సామర్థ్యాలు ఉపగ్రహ కమ్యూనికేషన్‌లో వినూత్నతను స్వేచ్ఛసాట్-విఓ ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఎన్ స్పేస్ టెక్ అనేది ఒక రక్షణ మరియు ఏరోస్పేస్ అంకుర సంస్థ (స్టార్టప్) అన్నారు. ఈ శ్రేణిలో తొలి పేలోడ్ PSLV c60 మిషన్ తో లాంచ్ అయ్యి POEM-4 ప్లాట్ఫారం ద్వారా ప్రయోగించబడుతుందని చెప్పారు. ఈ మిషన్ పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన యుహెచ్ఎఫ్ కమ్యూనికేషన్ మాడ్యూల్ యొక్క పనితీరు నిర్ధారించడాన్ని లక్ష్యంగా చేస్తుందన్నారు. భారతదేశం యొక్క స్వదేశీ సామర్థ్యాలు, వినూత్నతలను తమ పేలోడ్ ప్రదర్శిస్తుందన్నారు.

2లో



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

సిఎం తొలిసారి పర్యటన ఏర్పాట్లపై పల్నాడు కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సిఎంగా జిల్లాకు తొలిసారి వస్తున్న చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పకడబ్బందీగా చేయాలని అధికారులను పల్నాడు జిల్లా ఎస్పీ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. గురజాల మండలం పులిపాడుకు పింఛన్ల పంపిణీ, బహిరంగ సభ నిమిత్తం 1వ తేదీన సిఎం రానున్న నేపథ్యంలో నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛాంధ్ర ఆశయాలకు తగ్గట్టు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఘన వ్యర్థాలను తొలగించడం వంటివి చేయాలన్నారు. పౌర సేవలు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, జెసి సూరజ్ గనోరే, డిఆర్‌ఒ మురళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

టిడిపి పల్నాడు జిల్లా కార్యాలయ నిర్మాణం కోసం స్థల పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శాశ్వత కార్యాలయాన్ని నిర్మించుకోవాలని టిడిపి నేతలు నిర్ణయించుకున్నారు. అందుకు అవసరమైన స్థలాన్ని టిడిపి జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, భాష్యం ప్రవీణ్, జూలకంటి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు రావిపాడు-ఇస్సపాలెం డొంక రోడ్డులోని కొత్త రిజిస్ట్రేషన్ కార్యాలయం వెనుక భాగంలో అసైండ్, వాగు పోరంబోకు భూమిని సందర్శించారు. ప్రతిపాదిత భూమి స్వభావం, విస్తీర్ణం, హద్దులను ఆర్డీఓ కె.మధులత, తహశీల్దారు కె.వేణుగోపాలరావును అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య, నాయకులు మద్దూరి వీరారెడ్డి, సుబ్బరాయ గుప్తా, విజయ్ కుమార్, షేక్ కరీముల్లా, భాష్యం జగదీష్, జగ్గారావు, జనార్ధనబాబు, వాసిరెడ్డి రవి, అంకమ్మ చౌదరి, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

సెర్ఫ్ స్టాండింగ్ కౌన్సిల్ గా హరిబాబు

ప్రజాశక్తి పెదకూరపాడు



సెర్ఫ్ స్టాండింగ్ కౌన్సిల్‌గా పెదకూరపాడు మండలం హుస్సేన్ నగరానికి చెందిన లాయర్ మాగులూరి హరిబాబు నియమితులయ్యారు. రాష్ట్రస్థాయిలో సెర్ఫ్‌కు సంబంధించిన న్యాయ సంబంధమైన విషయాలు కౌన్సిల్‌గా ఆయన వ్యవహరించనున్నారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలపగా తనను నియమించినందుకు సిఎం చంద్రబాబుకు హరిబాబు ధన్యవాదాలు తెలిపారు.

కార్పొరేషన్‌లో దాహం కేకలు

(మొదటి పేజీ తరువాయి)

చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ డ్రెయినేజి పైపులైన్లు, తాగునీటిపైపు లైన్లు పక్కనే ఉన్నాయన్నారు. గోరంట్ల నీటి పథకం ఎప్పటికి పూర్తవుతుందో చెపాలని కోరారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు సుందరరామిరెడ్డి సమాధానమిస్తూ లీకేజీల వల్ల రెండుసార్లు ఒకటిన్నర రోజు చొప్పున నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ నల్లపాడులో ప్రత్యేక రిజర్వాయర్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఇందుకు డిపిఆర్ తయారు చేస్తున్నామని సుందరరామిరెడ్డి తెలిపారు. గోరంట్ల పథకాన్ని వచ్చేనెల 15 కల్లా పూర్తి చేస్తామని కమిషనర్ పి.శ్రీనివాసులు తెలిపారు. విలీన గ్రామాల్లో నీటి సమస్యలపై ఎమ్మెల్యే రామాంజనేయులు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు ప్రశ్నించారు. అధికారులు తగిన శ్రద్ధ పెట్టాలని, ఎప్పటి లోగా పూర్తి స్థాయిలో నీటి సరఫరా చేస్తారు. ఎన్ని రోజులకు ఒక సారి నీరు ఇస్తారు... ఎంత సమయం ఇస్తారో చెప్పాలని రామాంజనేయులు కోరారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కూడా నీటి సరఫరా సరిగా లేదని ఎమ్మెల్యే మాధవి ధ్వజమెత్తారు. గత నెల రోజుల కాలంలో రెండు సార్లు అధికారికంగా, అనధికారికంగా 10 రోజులు నీరు రావడం లేదన్నారు. అనధికార కుళాయిలు ఎక్కువగా ఉంటే వాటిని తొలగించాలన్నారు.

ఆర్‌వోబిపై గరం..గరం.

శంకర్ విలాస్ ఆర్‌వోబి నిర్మాణం వల్ల నష్టపోయే వ్యాపారులు, నివాసితులకు ఎటువంటి నష్టపరిహారం ఇస్తారని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రశ్నించారు. ఆర్‌వోబితో పాటు వ్యాపారులు ఆర్‌యూబి కట్టాలని కోరుతున్నారని, దీనిపై ఏం ప్రతిపాదన చేశారని ప్రశ్నించారు. ఇప్పటికే ట్రాఫిక్ సమస్య వల్ల నరకం చూస్తున్నారని ఆర్‌యూబి పనులు ప్రారంభిస్తే ప్రజలకు ప్రత్యామ్నాయం ఏమిటని అన్నారు. నష్టపోయే వారికి న్యాయం చేసిన తరువాతనే నిర్మాణానికి అనుమతివ్వాలన్నారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ డిపిఆర్ తయారు చేసే ముందు కౌన్సిల్ అభిప్రాయం తీసుకోవాలన్నారు. నష్టపోయే వారికి న్యాయం చేయాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం ఆర్‌అండ్‌బి, రైల్వే శాఖలు చేపడతాయని, స్థలం అప్పగించడం, నష్టపరిహారం చెల్లించడం కార్పొరేషన్ బాధ్యతని చెప్పారు. 120 అడుగుల వెడల్పుతో నిర్మాణం కోసం స్థలం అప్పగించాల్సి ఉందన్నారు. ఎవ్వరూ కోర్టుకు వెళ్లకుండా భాగస్వాములకు న్యాయంచేయాలని మేయర్ కావటి మనోహర్ నాయుడు,ఎమ్మెల్యే రామాంజనేయులు కోరారు. స్థలం కార్పొరేషన్ అప్పగించకుండా ఇతర శాఖలు నిర్మాణం చేయలేవని అందువల్ల కార్పొరేషన్ అభిప్రాయం తప్పని సరిగా తీసుకోవాలని మేయర్ కోరారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే మాధవి ధ్వజం

పారిశుధ్య అంశంపై ఎమ్మెల్యే మాధవి ధ్వజమెత్తారు. లోపాలను కప్పిపుచ్చుకోవడానికి కౌన్సిల్‌లో తప్పుడు సమాధానాలు ఇస్తున్నారని అన్నారు. ఖాళీస్థలాల్లో అధికంగా మున్సిపాల్టికి చెందినవి కూడా ఉన్నాయని, తొలుత వీటిని శుభ్రం చేయాలని కోరారు. హోర్డింగ్స్ మంజూరు విషయంలో నిబంధనలను అధికారులు సభ ముందు ఎందుకు ఉంచడం లేదన్నారు. హోర్డింగ్ మంజూరు విషయంలో పాటిస్తున్న నియమనిబంధనలు ఏమిటని తాను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు ఇచ్చారని ధ్వజమెత్తారు. ఇష్టానుసారంగా హోర్డింగులు ఏర్పాటు చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిచటం వల్ల మునిసిపాలిటీ ఆదాయం కోల్పోతుందన్నారు.

టిడిపి,జనసేన కార్పొరేటర్ల నిరసన

కౌన్సిల్ సమావేశంలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని టిడిపి, జనసేన కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. మేయర్ పోడియం ముందు బైఠాయించి నిరసన తెలపగా ఎమ్మెల్యేలు సర్ది చెప్పి వారిని పైకి లేపారు. తమ డివిజన్లలో తమకు చెప్పకుండా ఎమ్మెల్యేలు ప్రతిపాదనలు ఇవ్వడాన్ని వైసిపి కార్పొరేటర్లు కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం విభాగాల వారీగా కమిటీలు నియమించాలని డిమాండ్ చేశారు. కొన్ని నెలలుగా నిర్ధేశిత సమయానికి కౌన్సిల్ సమావేశాలు జరగడం లేదేని వైసిపి కార్పొరేటర్లు నిరసన తెలిపారు. ఆగస్టు 17న సమావేశం నిర్వహించారని మళ్లీ నాలుగు నెలల తరువాత జరుపుతున్నారని వైసిపి కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, ఈచంపాటి ఆచారి, రోషన్ తదితరులు నిరసన తెలిపారు. మూడు నెలలకు ఒకసారి సమావేశం జరపాల్సి ఉండగా నిర్ధేశిత సమయానికి జరపకపోవడంపై కౌన్సిల్ కార్యదర్శిని నిలదీశారు. వాదోపవాదాలు అనంతరం ప్రతి 45 రోజులకు సమావేశం నిర్వహించాలని మేయర్ కావటి మనోహర్ నాయుడు నిర్ణయించారు.

భోజనం కూడా సరిగా పెట్టడం లేదు

మహిళా కార్పొరేటర్లకు తగిన వసతులు లేవని, సమావేశానికి వస్తే సరిగా భోజనం కూడా పెట్టలేదని జనసేన కార్పొరేటరు అయిశెట్టి కనకదుర్గ విమర్శించారు. సరైన విశ్రాంతి గది, అటాచడ్ టాయిలెట్ ఏర్పాటు చేయడం లేదన్నారు. కాంట్రాక్టరు వద్ద లంచాలు తీసుకుని అధికారులు నాసిరకం భోజనం పెడుతున్నారన్నారని, భోజనానికి వెళితే ప్లేటు దొరకలేదని ఆగ్రహం వెలిబుచ్చారు.

రైతు వ్యతిరేక విధానాలపై 23న నిరసన

(మొదటి పేజీ తరువాయి)

రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు పాశం రామారావు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.రంగారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, కె.విటల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఢిల్లీలో రైతు పోరాట ఫలితంగా నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేసిన కేంద్రం దొడ్డిదారిన వివిధ పేర్లతో మళ్లీ వాటిని తీసుకొచ్చే యత్నం చేస్తోందని, అందులో భాగమే మార్కెటింగ్ చట్టమని తెలిపారు. పంటలకు మద్దతు ధర కల్పించాలని, రైతులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై ఢిల్లీ సరిహద్దు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు తీవ్రమైన అణిచివేత చర్యలు సాగిస్తున్నాయని వివర్శించారు. వారిపై కేసులు పెట్టి, మహిళా రైతులతో సహా వందలాది మందిని అరెస్ట్ చేసి జైల్లో నిర్బంధించారన్నారు. ఈ పరిస్థితుల నుండి సామరస్య వాతావరణ కల్పించాలని ఆలిండియా రైతు నాయకులు జగజ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 20 రోజుల నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారని తెలిపారు. మరోవైపు వైపు గ్రేటర్ నోయిడాలో భూములు కోల్పోయిన రైతులు చేస్తున్న ఉద్యమాన్ని అణచివేసేందుకు ఉత్తరప్రదేశ్ బిజెపి యోగి ప్రభుత్వం రైతులుపై అక్రమంగా కేసులు పెట్టి హింసిస్తోందన్నారు. రైతులపై నీటి ఫిరంగులు, భాష్పవాయు గోళాలను ప్రయోగించడం సిగ్గుచేటన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో జరిగే నిరసనలో రైతులు, ఇతర ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కోరారు.

దేశంలోని వైవిధ్యాన్ని కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ కెఎస్ లక్ష్మణరావు ప్రసంగించారు. దేశ సమైక్యతకు సమగ్రతకు మతసామరస్యం చాలా అవసరమన్నారు. మతసామర్యంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. చర్చాగోష్టిలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, లౌకిక, ప్రజాతంత్రవాదులు కె.రవిచంద్ర, వి.వి.కె.సురేష్, ఎ.కళ్యాణి, యు.రాజశేఖర్‌రావు, సమీర్, షకీలా, బి.లక్ష్మణరావు, ఆదంఖాన్, ఖాసీంఅలీ, ఎస్.కె.బాషా పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంప్ ఈస్ట్ ట్రాఫిక్ సిఐ జట్టు

(మొదటి పేజీ తరువాయి)

సతీష్‌కుమార్ మాట్లాడుతూ క్రీడల్లో 8 జట్లు పాల్గొనగా పురుషులకు 16 విభాగాల్లో, స్త్రీలకు 12 విభాగాల్లో పోటీలు నిర్వహించామని తెలిపారు. ఇదిలా ఉండగా పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన జట్టు నిలిచింది. ఎఆర్ విభాగం టీంలో పురుషులు ఎక్కువగా 36 గోల్డ్ మెడల్స్ సాధించగా తెనాలి సబ్ డివిజన్ టీంలో మహిళలు 42 గోల్డ్ మెడల్స్ గెలుపొందారు. పురుషులకు కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్ బాల్, తగ్ ఆఫ్ వార్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో, హేమర్ త్రో, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, షటిల్, పరుగు పందేలు నిర్వహించారు. మహిళలకు లెమన్ స్పూన్, టెన్నికాయిట్, జావలిన్ త్రో, హేమర్ త్రో, హై జంప్, లాంగ్ జంప్, షటిల్, పరుగు పందెంలో పోటీలు నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) హనుమంతు, ఎఆర్ డీఎస్పీ ఏడుకొండలరెడ్డిని, ఆర్‌ఐలు శివరామకృష్ణ, ఉదయ భాస్కర్, శ్రీహరిరెడ్డి, ట్రైనీ ఎస్‌పి శ్రద్ధ, అదనపు ఎస్‌పిలు రమణమూర్తి, రవిబాబు ప్రాల్గొన్నారు.

ఎన్ స్పేస్‌టెక్ ద్వారా మరో బుల్లి ఉపగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ స్పేస్ టెక్ తన సొంత కమ్యూనికేషన్ సాంకేతికతతో SwetchaSAT-Vxను అభివృద్ధి చేశామన్నారు. ఇది యుహెచ్ఎఫ్ నుండి Ku బ్యాండ్స్ వరకు విస్తత శ్రేణిని కవర్ చేస్తుందన్నారు. ఎన్ స్పేస్ టెక్ సంస్థ యొక్క సామర్థ్యాలను ఉపగ్రహ కమ్యూనికేషన్ వ్యవస్థలలో SwetchaSAT-VO ప్రదర్శించనుందని తెలిపారు. పూర్తి స్వదేశీ సాంకేతికతతో తమ పేలోడ్‌ను అభివృద్ధి పరిచామని వివరించారు. ముఖ్యంగా కమ్యూనికేషన్, పవర్, ఉప వ్యవస్థలలో స్వదేశీ వినూత్నత తో పాటు ఇంజినీరింగ్ అంశాలపై దృష్టి సారించింది పే లోడ్ నిర్మాణం చేపట్టామన్నారు. ఇస్రో యొక్క పిఎస్-ఎల్‌వి ఆర్బిటార్ మాడ్యూల్ (POEM-4)తో SwetchaSAT-VO ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. POEM-4 అనేది పిఎస్ఎల్‌వి రాకెట్ నాలుగవ దశలో దాటిన తర్వాత స్థిరమైన కక్ష వాతావరణంలో ప్రయోగ పరీక్షలను ఉపయోగించే వేదిక అన్నారు. దీని ద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థల యొక్క కఠినమైన నిర్ధారణను తమ పేలోడ్ ద్వారా పొందవచ్చన్నారు. భవిష్యత్తులో ఉపగ్రహ సాంకేతికతలో అభివృద్ధికి ఈ ప్రయోగం మార్గం సుగమం చేయనుందన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థలను అభివృద్ధి పరచడంపై తమ సంస్థకు ఉన్న అంకిత భావాన్ని SwetchaSAT-VO ప్రతిబింబిస్తుందని, ఈ మిషన్ ప్రపంచవ్యాప్తంగా కనెక్టివిటీని పెంపొందించే పరిష్కారాలను సృష్టించడంలో ఒక అడుగు ముందుంటుందని సంస్థ వ్యవస్థాపకులు దివ్య కొత్తమాసు చెప్పారు. విస్తత ఫ్రీక్వెన్సీ శ్రీనులను కవర్ చేయటంలో కమ్యూనికేషన్ సామర్థ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పేల్ ఓట్స్ పనిచేస్తాయన్నారు. దీని కారణంగా ఎన్ స్పేస్ టెక్ సంస్థ ఉపగ్రహ వ్యవస్థ



సంస్థ కో ఫౌండర్ కొత్తమాసు రఘురాంతో కలసి వివరాలు వెల్లడిస్తున్న కొత్తమాసు దివ్య

రూపకల్పన అలాగే అమలు విషయంలో మరింత ధృఢమైన స్థానం పొందగలుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి మిషన్లు బలమైన ప్రామాణికతను కలిగి ఉంటాయని తెలియజేశారు. ఇవి Ku బ్యాండు వరకు కమ్యూనికేషన్ సామర్థ్యాలను విస్తరించడానికి అనుకూలంగా ఉంటాయన్నారు. ఎన్ స్పేస్‌టెక్ సంస్థను 2020లో కొత్తమాసు రఘురాంతో కలిసి స్థాపించినట్లు తెలిపారు. రక్షణ, ఎయిరో స్పేస్ రంగాల్లోనూ, ఉపగ్రహ కమ్యూనికేషన్ వ్యవస్థలు స్పేస్ పరిష్కారాల్లో ఈ సంస్థ ఎంతో ప్రత్యేకతను కలిగి ఉందని అన్నారు. స్వదేశీ అభివద్ధి ఇంజనీరింగ్ పై దష్టి సారించిన ఈ సంస్థ దేశం యొక్క ప్రైవేట్ స్పేస్ రంగంలో కీలక భాగస్వామిగా అవతరిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ డిఫెన్స్, ఎయిర్ స్పేస్ పరిశ్రమలో దేశం యొక్క స్థానం పటిష్టం చేసేందుకు ఎన్ స్పేస్ టెక్ సంస్థ వినూత్న రీతులలో తన ప్రయాణం కొనసాగిస్తుందని తెలిపారు. ఎన్ స్పేస్ సెంటర్ ద్వారా వచ్చే ఏడాది మరో ప్రయోగ రూపకల్పనకు సిద్ధంగా ఉన్నట్లు సంస్థ కొత్తమాసు రఘురాం తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు కొత్తమాసు కుమార్ మణిశంకర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION): NARASARAOPET.
I.P. No. 52/2024.

Between:
Thota Anil Babu ... Petitioner.
And
1. Pillala Nageswara Rao,
2. Pilla Sowbhagya Lakshmi,
..... Respondents.

మా క్లయింటు అయిన తోట అనిల్ బాబు గారికి పిల్లల సుబ్బయ్య గారి కుమారుడు నాగేశ్వరరావు గారు బాకి ఉండి, సదరు బాకీలు ఎకవేయు దురుద్దేశంతో తమ తాలుకా ఆస్తులను అనగా నరసరావుపేట పట్టణంలోని టి.ఎస్.నెం.1584 మరియు డోర్ నెంబర్ 1-20-10 అండ్ అసెస్మెంట్ నెంబర్ 1024014934 గల ఆస్తిని 2వ రెస్పాండెంట్కు ది. 29.08.2024వ తేదిన ఒక దఖలు దస్తావేజు వ్రాయించి ఇచ్చినందున సదరు ఒకటవ రెస్పాండెంటును ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని మరియు 2వ రెస్పాండెంట్ పేరున ఉన్న ది. 29.08.2024న దస్తావేజు నెంబర్ 34098/2024 నెంబర్ కలిగిన దస్తావేజు రద్దు చేయమని నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో క్రెడిటర్ ఐపి దాఖలు చేసి ఉండగా శ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారు పై ఐ.పి విషయమునకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా ఆర్డర్ వేసి ఉన్నందు వలన సదరు ఆర్డర్కు లోబడి ఈ ప్రకటన జారీచేయడమైనది. కనుక పై విషయములలో ఎవరికైన ఎటువంటి ఆసక్తి ఉన్నను లేక అభ్యంతరములు ఉన్న ఎడల సదరు వ్యక్తులందరు ది. 06.01.2025వ తేదిన ఉదయం 10.30 గం॥లకు గాని ఆ తేదికి ముందుగా కాని న్యాయవాది గారి ద్వారా కానీ నేరుగా కానీ నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి ఎదుట హజరై తమకు గల అక్షేపణలు తెలియచేసుకోవాలని కోరడమైనది.

వాయిదా తేది:06.01.2025.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం

నల్లిబోయిన ఆంజనేయులు
పిటిషనరు తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి-522403.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి. 33/2024 ఓ.యస్.నెం. 243/2022

బిట్వీన్:
మల్లెల శాంతి .... పిటీషనర్ / డిహెచ్ఆర్
వర్సెస్
పఠాన్ ఖాజావలి ఉరఫ్ చినఖాజావలిఖాన్
.... రెస్పాండెంటు / జెడిఆర్

నోటీసు
పఠాన్ ఖాజావలి ఉరఫ్ చినఖాజా వలిఖాన్ తండ్రి : షఫిఖాన్, ఇంటి నెం. 18-156/1, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

ఇ.పి. పరిహారములను కోరుతూ డిహెచ్ఆర్ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు కేసు వాయిదా ది. 23-12-2024 కలదు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ అక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : 23-12-2024

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)

డి.చెన్నయ్య,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 9440214833.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL WOMEN COURT (V ADDNL. DISTRICT JUDGE)
AT: KHAMMAM
MATO.P. No. 480/2023

Between:
Vulloju jyothi @ Gurram jyothi
.... ..Claim petitioner
Basheed. Sk and others ..... Respondents
To
Basheed Sk, S/o. Mahaboob china subhani, Age: 42, Occu: Driver of Heir Bus bearing No AP. 39 TE 7839, R/o H. No. 1-137/C, Muslim palem, venigondla peda kakani Mandal, Guntur District.A. P 522509

NOTICE

Take Notice that the above named claim petitioner have filed the above O.P. against the respondents claiming compensation. The above case is stands posted to 10-01-2025 for your appearance.Therefore, you are here by directed to appear before the Hon'ble court on 10-01-2025 at about 10.30 A.M in person or through an advocate without fail. Failing which the matter will be decided ex-parte against you.

//By order of the court //

Yeginati Nageswar Rao
Advocate, Khammam
20-12-2024 **cell 9848368823**
Khammam

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి. 11/2024 ఓ.యస్.నెం. 183/2020

బిట్వీన్:
కనమర్లపూడి రవికుమార్ ... పిటీషనరు / డిహెచ్ఆర్
వర్సెస్
కొలిశెట్టి ప్రదీప్‌కుమార్ ... రెస్పాండెంటు/ జెడిఆర్

నోటీసు

కొలిశెట్టి ప్రదీప్‌కుమార్, తండ్రి : సంపూర్ణం, ఇంటి నెం. 13-5, అమ్మవారిగుడి వద్ద, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

ఇ.పి. పరిహారములను కోరుతూ డిహెచ్ఆర్ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు కేసు వాయిదా ది. 24-1-2025 కలదు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : 24-1-2025

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)

డి.చెన్నయ్య,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 9440214833.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.12/2024

బట్వీన్ :
పేటేటి రాజేశ్వరరావు ..... వాది
ఎదిరి
1. దోనేపూడి అనిత
2. షేక్ చిన్న బాజీ .... ప్రతివాదులు

టు:
డి-1 : దోనేపూడి అనిత భర్త ప్రవీణ్ కుమార్, డోర్ నెం.25-27-28, లక్ష్మీనగర్ కాలనీ, లాలూపురం రోడ్డు, గుంటూరు.

ఈ నెంబరున ఈ కేసులో 1వ ప్రతివాది మరియు 2వ ప్రతివాది అయిన షేక్ చిన్న బాజీ మీద పై కోర్టులో వాదులు స్పెసిఫిక్ ఫెర్మామెన్స్ ఆఫ్ సూట్, దావా దాఖలు చేసి, మీకు ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనకుండా కావాలని కాలయాపన చేయుచున్న ందున మీకు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారముగా ఈ పేపరు ద్వారా ఈ నోటీసు పంపించుకొనటమైనది. మీరు ది.23-12-2024న పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-30 ని॥ లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది : 23-12-2024

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

ఇట్లు,
కె. దుర్గాప్రసాద్
వాది తరుపున న్యాయవాది
గుంటూరు
సెల్ నెం : 9440443200

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 52/2023 ఇన్ ఓ.యస్.నెం. 225/2017

బిట్వీన్ :
గుదిబండి రాజేంద్రప్రసాద్ రెడ్డి వగైరాలు...పిటీషనర్సు
ఎదిరి
1. ఆరుమళ్ళ నాగిరెడ్డి (డైడ్)
2. ఆరుమళ్ళ సాంబ్రాజ్యం (డైడ్)
3. గుదిబండి శివకమల, వగైరాలు
.... రెస్పాండెంట్స్

టు :
ఆర్-21 : ఆరుమళ్ళ విజయలక్ష్మి
భర్త లేటు హనుమంతారెడ్డి
ఆర్-22 : ఆరుమళ్ళ మను
తండ్రి లేటు హనుమంతారెడ్డి
నివాసం: డోర్ నెం. 1-1417, ఓల్డ్ బ్యాంక్ కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా.

ఈ నెంబరున ఈ కేసులో 19వ రెస్పాండెంటు అయిన ఆరుమళ్ళ హనుమంతారెడ్డి గారు చనిపోయి నందున సదరు మీ ఇరువురును వారసులుగా చేర్చమని పై కోర్టులో పిటీషనర్లు అండర్ ఆర్డర్ 22, రూల్ 4 మరియు ఆర్డర్ 6 రూల్ 17 అండ్ సెక్షన్ 151 ఆఫ్ సి.పి.సి. ప్రకారముగా పిటీషను దాఖలు చేసుకొని, మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపిననూ, మీరు తీసుకొనకుండా కావాలని పై దావా ప్రొసీడింగ్సును ఆలస్యము చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా ఈ నోటీసు పంపించుకొనట మైనది. మీరు ది. 10-01-2025న పై కోర్టులో ఉదయం గం. 10-30 ని॥ లకు మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు అయ్యి, మీ ఆక్షేపణలు తెలుపకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు యక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది : 10-01-2025

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

ఇట్లు,
ఆరిమండ రామిరెడ్డి
కళ్ళం శేషిరెడ్డి
వేమూరి రాజశేఖర్
వేమూరి రవి
పిటీషనర్లు తరుపున న్యాయవాదులు
తెనాలి.
సెల్ నెం : 9440227079

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT TENALI
E.P. 116/2019 IN O.S. 165/2019

Between
K.D. Seetha .... D.Hr.
And
K.Baji .... J.Dr.
To,
K.Baji, S/o, R/o

పై నెంబరు గల కేసులో మీరు జెడిఆర్ అయివున్నారు. శ్రీయుత కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనుట లేదు. శ్రీయుత కోర్టువారు 3/24 ఉత్తర్వు ప్రకారం ది. 27-12-2024 తేదీ పై కోర్టునందు జెడిఆర్ హాజరు కావలెను. లేనియెడల శ్రీయుత కోర్టు తీసుకొను ఉత్తర్వులకు కట్టుబడి ఉండవలెను.

ఇట్లు
ఆలూరి నాంచారయ్య,
కొమ్మూరి మేరీగ్రేస్,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాదులు,
తెనాలి.

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, అంకిరెడ్డిపాలెం శివారు, చల్లావారిపాలెం గ్రామం, డోరు నెం: 10-132/1రు కాపురస్తులు పెతాళ్ళ సాంబశివరావు గారి భార్య 1) పెతాళ్ళ రాజ్యలక్ష్మి, గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, కొప్పురావూరు గ్రామం, డోరు నెం:6-30రు కాపురస్తులు పతియాల నాగపూర్ణచంద్రరావు గారి భార్య 2)పతియాల వెంకట రమణ అనే మేము తెలియజేయునది ఏమనగా, గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, చల్లావారిపాలెం గ్రామం ఏరియా అంకిరెడ్డిపాలెం గ్రామం తాలుకు డి నెం: 834రు దాఖలా చ.గ 172 లు ఖాళీ స్థలమును ది.25-11-2017న గుంటూరు జిల్లా, అంకిరెడ్డిపాలెం శివారు, చల్లావారిపాలెం గ్రామం, కాపురస్తులు పతేళ్ల వెంకట్రామయ్య గారి భార్య పాపమ్మ గారి వలన దఖలు పొంది వారిచే నల్లపాడు యస్.ఆర్.ఓ.లో శెటిల్‌మెంటు దస్తావేజు నెం: 7032/2017రుగా మా పేరుతో రిజిస్టరు కాబడిన దస్తావేజును మా ఇంటి వద్ద నుండి నల్లపాడు జిరాక్స్ తీసుకొనుటకు వెళ్ళు సమయములో మార్గ మధ్యలో ఎక్కడో జారీ పడిపోయినది. తదుపరి గమనించి ఎంత వెతికినను దొరికియుండలేదు. కావున సదరు ఒరిజినల్ శెటిల్ మెంటు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసులో అందజేసిన వారికి తగు బహుమతి ఇవ్వబడును.అట్లు కాక సదరు దస్తావేజును ఎవరికైనా దుర్వినియోగపరిచిన యెడల మేము తీసుకొను చట్టపరమైన చర్యలుకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

శ్రవణ్ త్రిపురమల్లు, B.A., LL.M.
Advocate, D.No.22-11-69, Tripuramallu Complex, Thunuguntla Vari Street, Lalapet, Guntur. Cell:9032457497.

నోటీసు
(Under Order 5 Rule 20 of C.P.C)
మహారాజశ్రీ శ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A No 98/2015 In O.S No 8/2007

Between:-
Gottipati Bhagya Lakshmi
.... Petitioner/Plaintiff
-Vs-
1. Gottipati Subbarao (died) (D1)
2. Makineni Chandra Mouli (D2)
3. Pavuluri Venkata Subbayamma (D3)
4. Gottipati Janaki
5. Gottipati Sitha rama Kalyan
6. Gottipati Mahesh
(4to6 are LR's of the 1st Defendant)
...... Respondents

To:
RESPONDENT NO.5:-
Gottipati Sitarama Kalyan
S/o. Subbarao (late), R/o. Thimmapuram Village and Post, Edlapadu Mandal, Palnadu Dt.,

పై నెంబర్ దావా 8/2007 నందు I.A No. 98/2015 ఫైనల్ డిగ్రీ కోరుచూ పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారి ద్వారా మీకు నోటీసు, రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు పంపిననూ మీరు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకోనందున అనేక కారణములతో వాపసు పంపినందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము మీకు తెలియజేయునది, పై నంబర్ పిటీషన్లో మీ హాజరు నిమిత్తము 2025 వ సం:: జనవరి నెల 10 వ తేది కు వాయిదా యున్నది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు గారి ద్వారా గాని ఉదయం గం::10.30ని::లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న ఎడల మనవి చేసుకొన గలరు. అట్లు లేని ఎడల, ఇందు విషయమై మీ పరోక్షమందు, విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది. 10-01-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ “ప్రకటన” వేయించబడినది)

పంగులూరి ఆంజనేయులు చౌదరి
కొండ్రగుంట రామకృష్ణ
అందె శివబాబు
పిటిషనర్ తరపు న్యాయవాదులు
చిలకలూరిపేట-522,616.



మాట్లాడుతున్న శివశంకర్

రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి, రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఎపి ఎంఎస్ఎంఇ డిసి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ పేర్కొన్నారు. ‘లఘు ఉద్యోగ భారతి’ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసి యోగీష్‌చంద్ర అధ్యక్షతన శుక్రవారం ‘ఎంఎస్ఎంఈ సంగమం 2024’ కార్యక్రమం గుంటూరులోని ఓ ప్రేవేటు ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ నూతన పారిశ్రామిక విధానంలో ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం కల్పించటంతోపాటు, పారిశ్రామిక వేత్తలకు ఆర్థికభద్రత, అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఎం.ఎస్.ఎం.ఈ. ఉద్యమ్ పోర్టల్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకొని ఎం.ఎస్.ఎం.ఈ. అభివృద్ధి కార్పొరేషన్ అందించే ప్రోత్సాహకాలకు అర్హత సాధించాలని సూచించారు. తొలుత చిన్న తరహా పరిశ్రమలు పారిశ్రామిక వాడల్లో ఏళ్ళ తరబడి ఎదుర్కొంటున్న సమస్యలను గురించి లఘు ఉద్యోగ భారతి రాష్ట్ర అధ్యక్షులు మాదల వెంకటేశ్వరరావు వివరించారు. తులసీ గ్రూప్ అధినేత తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూ ఎపిఐఐసి ఏర్పాటు చేసిన పారిశ్రామిక వాడల్లో కేటాయించిన ప్లాట్స్ చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయని, కొంతమంది లబ్ధిదారులు వారికి కేటాయించిన ప్లాట్లలో పారిశ్రామికేతర కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని, తద్వారా పొరుగున వున్న పరిశ్రమలకు ప్రమాదాలు పొంచి వున్నాయని, సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షించి కేటాయించిన ప్లాట్లను సద్వినియోగపరచేలా చూడాలని కోరారు. పాపులర్ షూమార్ట్ ఎండి చుక్కపల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో వందలకొద్దీ షూ కంపెనీలు ఉన్నాయని, ప్రభుత్వం 5 శాతం నుండి 12 శాతం జి.ఎస్.టి ఏకంగా పెంచటం వలన వినియోగదారుల నుండి సొమ్ము రాబట్టి ప్రభుత్వానికి పన్నుల రూపంలో కట్టబెట్టాల్సి వస్తుందన్నారు. లఘు ఉద్యోగ భారతి జాతీయ అధ్యక్షులు ఘనశ్యాం ఓర్ఝా, జాతీయ కార్యదర్శి ఓంప్రకాష్‌గుప్తా, జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రకాష్‌చంద్ర, జాతీయ సంయుక్త కార్యదర్శి ఎం.మోహనసుందరం, జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు అన్నే కృష్ణబాలాజీ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ. ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకట్రావు, ఏపీ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పి.భాస్కరరావు, ఇంపెక్ సాఫ్ట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ తులసి కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

GENERAL NOTICE
IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION) :: TENALI
I.P No: 12 / 2023

BETWEEN :
Jonnala Parameswara Reddy. ....Petitioner
and
Nalla Rama Rao & Others. ....Respondents
To,
R-2: Sri Satya Sai Crop Chemicals, Opp. HP Petrol Bunk, Etukuru Road, Guntur-522001.
R-5:KPR fertilizers Ltd., Auto Nagar, Phase-3 , SMRT Back side, Vijayawada-520007.
R-7: Godrej Agrovet Ltd., Door.No.12-13-188, above AP Co-Operative Bank, Street No.2,Tarnaka, Hyderabad-500007
R-10: Parijat Industries(Ind) pvt. Ltd., M/s. MRP Crop Care, Ground floor, 8-202, Kavyasree Cotton Ginning Mills, Near By-Pass Road, Etukuru Village, Guntur Rural Mandal, Guntur Dt-522017.
R-11: Greenstar Fertilizers Ltd., 74/32/1 Flat No.B1, Krishna Godavari Apartment, Pappula Mill Road, Dammar Nagar, Vijayawada, Krishna Dt - 520008 .
R-18: Gujarat Insecticides Ltd.,19/7/676 Deccan Factory Compound Sangadigunta guntur , Guntur Dist. 522001
R-20: Avuthu kulandra Reddy, Opp. Morrispet Union Bank, Morrispet, Tenali, Guntur District-522202.
R-21: Accolade Organics,15 Main Raod Laxmipuram Guntur guntur District.-522007
R-22: Swal Corporation Pvt Ltd., Door.no. 54/20/4/3, Plot No.40, Gurunanak Colony, Vijayawada,. NTR District - 520001, A.P.
R-24: Padarthy Narayana Rao, New firm, Opp. Ganganamma Temple, Ganganammapet, Tenali, Guntur District-522202
R-30: Bommisani Anjali Devi, W/o.Gangadhara Rao, R/o.Mainroad, Burripalem Village, Tenali Mandal Guntur District - 522301.
R-31: Ramireddy Sankara Reddy, S/o.Sanjeev Reddy, R/o.Door No.12-7-19, R/o. Malladivaristreet, Tenali Mandal & Taluka, Guntur Dt-522202.
R-33: Kota Radhakrishna,S/o.Kota,R/o.Opp. Repalle Gate Road,Morrispet, Tenali(Md),Guntur - 522202.
R-34: Avutu Veera Reddy, S/o.Subba Reddy,R/o. Opp. Repalle Gate Road, Morrispet, Tenali Mandal, Guntur Dist- 522202.
R-37: Kesari mahalakshmi, W/o.Chandra Sekhara Reddy, R/o.4th Cross, Postal Colony, Nellore City, Nellore District - 524004.
R-42: Edara Mahesh Reddy,S/o.Unknown, R/o.Door No:11-16-22/7a, Ramireddypet, Narasaraopet, Palanadu Dt-522601.
R-43: Kakumanu Mahesh Reddy, S/o.Unknown, Flat No.302, NRT Pride, Narasaraopet, Palanadu Dist. -522601.

పై నెంబరు ఐ.పిలో రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది.06-01-2025**కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు.లేనిచో శ్రీ కోర్టువారిచే మీపరోక్షంగా విచారించి తీర్మానించబడును. **(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)**

వాయిదా తేది:06-01-2025.

వి.బి.సుమంత్, పిటీషనరు తరపు అడ్వకేట్, నారాకోడూరు, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా,

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి దుగ్గిరాల : మండలంలోని పెనుమూలి గ్రామ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుమూలికి చెందిన పూనూరు నాగరాజు (26) అక్కడికక్కడే మృతి చెందాడు. పెనుమూలి నుండి తన స్నేహితుడు మహేష్‌తో కలిసి దుగ్గిరాల వస్తుండగా ఎదురుగా అత్యంత వేగంగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం ఢీ కొట్టినది. వెనుక కూర్చున్న మహేష్‌కు స్వల్ప గాయాలవగా వాహనం నడుపుతున్న నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎదురుగా వచ్చిన వాహనం ఉత్తర ప్రదేశ్‌కు చెందిన వరి ధాన్యం కోసే కోత మిషన్ వారికి చెందినదిగా పోలీసులు తెలిపారు. వాహనంపై ఉన్న ఇద్దరిని అదుపులో తీసుకున్నారు. న్యాయం చేయాలని మృతుని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో కోతమిషన్ యజమానితో ఎస్ఐ వెంకట రవి సంప్రదించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడ ంతో బాధితులు ఆందోళన విరమించారు. మృతుడు లారీ డ్రైవర్ అని, అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

NOTICE
IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: TENALI
I.P No: 39 / 2022

BETWEEN :
Mohammad Zakir Hussain. ...Petitioner
And
Kongara Radha Rani & Others. ... Respondents
To,
R-5: Pathan Basheer Unnisa,W/o.Subhani,R/o. Morampudi Village, Duggirala Mandal, Guntur Dist.
R-7: Pathan Mastan Khan, S/o.Aziz Khan, Employee in Sangam Dairy, Vadlamudi(V),Chebrolu(Md), R/o. Morampudi Village, Duggirala Mandal, Guntur Dist.,
R-22: Noumanur Rehman,S/o.Not known to the Petitioner, R/o.Vijayawada Town, Krishna Dist.

పై నెంబరు ఐ.పిలోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటీషనులోని రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసు నిమిత్తం **ది.27-12-2024**కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు.లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును. **(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)**

వాయిదా తేది:27-12-2024

I.శ్రీనివాస రావు, పిటీషనరు తరపు న్యాయవాది, గుంటూరు, సెల్ : 9441692385



సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

వరికపూడిసెల పనులు చేపట్టండి

సిఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి- మాచర్ల : పల్నాడు ప్రాంత వాసుల దశాబ్దాల కలైన వరికపూడిసెల ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని సిఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విన్నవించారు. వెలగపూడిలోని క్యాంపు కార్యాలయంలో సిఎంను ఎమ్మెల్యే శుక్రవారం కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పల్నాడు జిల్లాలోనే మాచర్ల నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని, ప్రత్యేక దృష్టితో చూడాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి తోడ్పాటు అనందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట నాయకులు చిరుమామిళ్ల మధుబాబు, కజ్జం సైదయ్య, పంగులూరి అంజయ్య, పుల్లయ్య తదితరులున్నారు.



నాణ్యతా ప్రమాణాలుంటేనే ధాన్యం కొనుగోలు

యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఏవో

ప్రజాశక్తి - దాచేపల్లి : నడికుడి మార్కెట్ యార్డులో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిన నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి డి.పాపకుమారి శుక్రవారం పరిశీలించారు. ధాన్యాన్ని ఆరబెట్టిన వారిలో ఆరుగురు ట్రేడర్స్ రైతుల వద్ద ధాన్యం కొని మార్కెట్ యార్డులో ఆరబోసుకున్నారని అన్నారు. పిడుగురాళ్ళ మండలం వీరాపురానికి చెందిన సజ్జ సాంబశివరావు 18 ఎకరాల్లో వచ్చిన పంటలను యార్డులో ఆరబెట్టుకున్నారని చెప్పారు. బహిరంగ మార్కెట్లో 75 కిలోల బస్తా రూ.1800 ధర ఉన్న కారణంగా వారు అక్కడే అమ్ముకుంటామని చెప్పినట్లు తెలిపారు. రైతుసేవా కేంద్రాల్లో అమ్మాలనుకుంటే నాణ్యత ప్రమాణాలు అనుగుణంగా ఉండాలన్నారు. ఈ-క్రాప్ నమోదై ఉండాలని, తేమశాతం 17 ఉండేలా చూసుకోవాలని చెప్పారు.

వర్సిటీ ఖోఖో జట్టుకు విక్టరీ కాలేజీ విద్యార్థినులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేటలోని విక్టరీ డిగ్రీ కాలేజీలో ఈ నెల 17,18 తేదీల్లో జరిగిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళల ఖోఖో పోటీల్లో తమ కళాశాల జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుందని విక్టరీ డిగ్రీ కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ బద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు విద్యార్థినుల అభినందన సభ శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సి.వేణుగోపాల్ మాట్లాడుతూ చదువు, క్రీడలు రెండు కళ్లలాంటివన్నారు. పీడీ ఎన్.కృష్ణంరాజు మాట్లాడుతూ తమ కాలేజీకి చెందిన పి.లక్ష్మీతిరుపతమ్మ, పి.మానస, కె.మంగమ్మ వర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని, వీరు ఈ నెల 28-31 తేదీల్లో కేరళలోని క్యాలికట్ యూనివర్సిటీలో జరిగే దక్షిణ భారత విశ్వ విద్యాలయ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



స్మార్ట్ మీటర్లతో మరింత అధికంగా బిల్లులు



ప్రజాశక్తి-చిలకలూరిపేట

పెరిగిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపేయాలని, అదానీ సంస్థలతో విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని అఖిలపక్ష పార్టీలు, దళిత, గిరిజన, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేశాయి. కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేయబూనుకున్న స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని అప్పుడు చంద్రబాబు, లోకేష్ పిలుపునిచ్చారని, విద్యుత్ ఛార్జీలను పెంచబోమని కూడా ఎన్నికలప్పుడు హామీనిచ్చారని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా గత వైసిపి ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తోందన్నారు. నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు మరింత వేగంగా తిరిగి బిల్లులు ఇంకా ఎక్కువగా వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్తు అధిక చార్జీలకు కొనుగోలు చేయటం అన్యాయమన్నారు. ఆ ఒప్పందాలు బహిర్గతం చేసి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. సిపిఐ ఏరియా కార్యదర్శి టి.బాబూరావు, విసికె పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వి.ముత్తయ్య మాట్లాడుతూ చీకటి ఒప్పందాలతో భవిష్యత్తులో ప్రజలు అంధకారంలో ఉండాల్సి వస్తుందన్నారు. సీమాంధ్ర సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె అల్లాబక్షు, ఏ.పి. గిరిజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీనునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇదే విధంగా ముందుకెళ్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు. అనంతరం తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్‌కు వినతిపత్రం ఇచ్చారు. వివిధ సంఘాల నాయకులు ఎస్.బాషర్, సిహెచ్ నిర్మల, పి.భారతి, పి.శివపార్వతి, ఎస్.బాబు, బి.కోటనాయక్, టి.ప్రతాపరెడ్డి, పి.శ్రీనివాస్‌రావు, ఎస్.కె.ఫైరోజ్, ఎస్‌కె.సుభాని, జి.వరహాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని విఠంరాజుపల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యుత్ బిల్లులను స్థానికులతో కలిసి దహనం చేయగా నాయకులు



పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కె.హనుమంతరెడ్డి, కె.శివరామకృష్ణ, ఆర్.మునివెంకటేశ్వర్లు, కేశవరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం భైరవునిపాడులో విద్యుత్ బిల్లులను సిపిఎం ఆధ్వర్యంలో దహనం చేసి నిరసన తెలిపారు. నాయకులు ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడారు. జె.శ్రీను, జకరయ్య, స్థానికులు పాల్గొన్నారు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అమిత్‌షాకు మంత్రి పదవి



సత్తెనపల్లిలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్, ఇతర సంఘాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రిమండలి నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్ డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి తాలూకా సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. నాయకులు డి.జ్ఞానరాజ్ పాల్, చాంద్‌బాషా, ఎం.వేదాద్రి, కె.లక్ష్మయ్య, కె.ఆనంద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని పిల్లుట్ల రోడ్‌లో సిపిఎం, సిపిఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. సిపిఎం మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి దళితులు, గిరిజనులు, మైనార్టీల పై దాడులు జరుగుతున్నాయని, భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగానే అంబేద్కర్‌పై ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ బిజెపి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందని, దీనిలో భాగంగానే మత విశ్వాసాల పైన ఆచారా, అలవాట్లు పైన దాడులు చేస్తోందని విమర్శించారు. మనువాద భావజాలాన్ని వంటబట్టించుకున అమిత్‌షా అందుకు అనుగుణంగానే ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు బి.వెంకటేశ్వర్లు, జి.బిక్షాలు, సిహెచ్.ముక్కంటి, ఎం.రాఘవులు, ఎం.చిన్న, కనకారావు, డి.వెంకయ్య, కె.రామయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.



పిడుగురాళ్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - దాచేపల్లి

అమిత్ షా వ్యాఖ్యలను ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ నాయకులు ఖండించారు. అమిత్‌షా అనుభవిస్తున్న మంత్రి పదవి కూడా అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం వచ్చిందేనని గుర్తు పెట్టుకోవాలన్నారు. దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పడంతోపాటు మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పి.సుధీర్, కె.కరుణాకర్, కె.కొండలరావు, ఎం.సుగుణరావు, ఎం.శ్రీనివాసరావు, జాకీర్ హుస్సేన్, సిహెచ్.దానియేలు, పి.బాబు, షేక్ సైదులు, బి.మరియానందం పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదార్లకు హెల్మెట్ లేకుంటే కేసులు

- పల్నాడు ఎస్పీ కె.శ్రీనివాసరావు
- పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీలు



అవగాహన ర్యాలీలో ఎస్పీ, ఇతర పోలీసులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షిత ప్రయాణం చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు సూచించారు. హెల్మెట్ ప్రాధాన్యంపై నరసరావుపేట శుక్రవారం ర్యాలీ, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపే వారిపై, త్రిబుల్ రైడింగ్, సీట్ బెల్ట్ పెట్టుకోని వారిపై, వాహనాలు నడిపే మైనర్లపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలై చనిపోతున్నారని తెలిపారు. డీఎస్పీ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేక, భద్రతా ప్రమాణాలు పాటించకుండా ప్రయాణాలు చేసి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, వారిపై ఆధారపడిన కుటుంబం రోడ్డున పడుతున్నాయని చెప్పారు. ద్విచక్ర వాహనం నడిపేవారు లైసెన్స్‌తో పాటు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధారణ ఉపయోగాలను వివరించారు. అడ్మిన్ ఎస్పీ జెవి.సంతోష్, ట్రాఫిక్ సిఐ లోకనాథం,నరసరావుపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

హెల్మెట్ ధారణపై డీఎస్పీ ఎం.హనుమంతరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎవరైనా హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిఐలు బ్రహ్మయ్య, శ్రీనివాసరావు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జ్ఞానజ్యోతి శిక్షణను పరిశీలించిన డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఫౌండేషన్ ఆఫ్ లిట్రరసీ, న్యూమరసి ప్రోగ్రామ్‌లో భాగంగా జ్ఞానజ్యోతి శిక్షణను జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆటలు, పాటల ద్వారా విద్యార్థులకు బోధించే విధంగా శిక్షకులు తయారు చేసిన పలు నమూనాలను పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో గుంటూరు మండల విద్యాశాఖ అధికారులు అబ్దుల్ ఖుద్దూస్, జ్యోతికిరణ్, పాఠశాల హెచ్‌ఎం ఎండి.ఖాసిం, సమగ్రశిక్ష సిఎంఒ అనిల్, ఏపిఒ శ్రీలక్ష్మి, పరిశీలకులు సూరిబాబు, డిఆర్‌పిలు పాల్గొన్నారు. అనంతరం గుంటూరు పట్టణంలోని చలమయ్య హైస్కూల్ పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ఆల్‌ఇన్‌వన పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బెజవాడ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దేసు బాల శ్రీనివాసరావు, కోశాధికారి టి.శేష వెంకట సత్యవరప్రసాద్, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హైమారావు పాల్గొన్నారు.

శంకర్ విలాస్ ఆర్ఓబీ డిజైన్లపై కలెక్టర్ సమీక్ష



మ్యాప్‌ల ద్వారా డిజైన్లు పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని శంకర్ విలాస్ సెంటరులో నూతనంగా నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను ట్రాఫిక్ రద్దీ నివారణకు అనుగుణంగా, ఐకానిక్ ఆర్కిటెక్చర్ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ శంకర్ విలాస్ ఆర్ఒబి నిర్మాణానికి సంబంధించి ఆర్‌అండ్‌బి అధికారులు రూపొందించిన డిజైన్లపై అర్‌అండ్‌బి, మున్సిపల్, రైల్వే, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డీపీఆర్ కన్సల్టెన్సీ రూపొందించిన రెండు డిజైన్లను ఆర్‌అండ్‌బీ అధికారులు కలెక్టర్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్, మ్యాపుల ద్వారా వివరించారు. దాదాపు కీ.మీ పోడవుతో అరండల్ పేట పదవ లైను నుంచి మహిళా కళాశాల వద్ద ఉన్న జంక్షన్‌కు వంద మీటర్లు ముందు వరకు మొదటి డిజైన్ ప్రతిపాదించారు. హిందు కళాశాల సర్కిల్ ముందు వరకు రెండో డిజైన్‌ను ప్రతిపాదించారు. డిజైన్, పిల్లర్ల నిర్మాణం, సర్వీస్ రోడ్లు, అండర్ పాస్‌లు, బ్రిడ్జ్‌పై డిజైన్లు కలెక్టర్ మ్యాపులలో క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులతో సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతంలో నిర్మిస్తున్న శంకర్ విలాస్ ఆర్వోబి ఐకానిక్ డిజైన్‌తో పాటు, పిల్లర్లపై జిల్లా బ్రాండ్ ప్రతిభింబించేలా డిజైన్లు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ సజావుగా కొనసాగేలా అండర్ పాస్‌ల ఏర్పాటుపై ప్రత్యేకంగా పరిశీలించి చర్య తీసుకోవాలన్నారు. మహిళా కళాశాల రోడ్డు నుంచి వచ్చే ట్రాఫిక్‌కు అనుగుణంగా ప్రతిపాదించిన డిజైన్లను ఆమోదించే అంశాన్ని పరిశీలించటం జరుగుతు ందన్నారు. దీని కోసం మూడు రోజుల్లో మహిళా కళాశాల రహధారిపై ప్రయాణించే వాహనాల ట్రాఫిక్ పై 24 గంటలు సర్వే చేసి డిసెంబరు 24 నాటికి నివేదిక అందించాలన్నారు. ట్రాఫిక్ సర్వే నివేదికకు అనుగుణంగా డిజైన్లపై చర్చించి తుది నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు. సమావేశంలో ట్రాఫిక్ డీఎస్పీ ఎం రమేష్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, ఈఈలు విశ్వనాథరెడ్డి, చిన్నయ్య, అసిస్టెంట్ సిటి ప్లానర్ రెహమాన్ , రైల్వే డీఈఎన్ భరత్‌కుమార్, స్ట్రక్ట్ ఇన్‌ఫ్రా కన్సల్టెన్సీ ప్రతినిధులు నరేంద్ర, ప్రణీత్, సిటిజన్స్ ప్రతినిధి కుటుంబరావు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

కులమతాలకు అతీతంగా జీవించాలి

- సెమీక్రిస్మస్ వేడుకల్లో కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు కలక్టరేట్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల హైటీ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి , జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఆంధ్రప్రదేశ్ మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఉండవల్లిశ్రీదేవి, జేసీ ఏ.భార్గవ్‌తేజ, ఎమ్మెల్యేలు మొహమ్మద్ నజీర్ అహ్మద్, గల్లా మాధవి, ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ , జీయంసీ డిప్యూటీ మేయర్ సజీలా, రెవరెండ్ ఫాదర్. ఇన్నయ్య బెల్లంకొండ, రెవరెండ్ పరదేశిబాబు, రెవరెండ్ ఎస్ఆర్ రొొసెలినే, రెవరెండ్ యం. గేబ్రియల్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రైస్తవంలో ఉన్న విలువలు, ప్రేమ , ఓర్పు , సహనం , నిజాయితీలను కుల మతాలకు అతీతంగా అందరూ పాటిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సెమీక్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఒ షేక్. ఖాజావలి , జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్. మహబూబ్ షరీఫ్ , మైనారిటీ కార్పొరేషన్ ఈడి జమీర్‌బాష , సోషల్ వెల్ఫేర్ డీడీ మదూసుధనరావు తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో సత్తాచాటిన భాష్యం విద్యార్థులు



విద్యార్థులతో భాష్యం రామకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు

అబాకస్ పోటీల్లో విశేష ప్రతిభ చూపిన విద్యార్థులను భాష్యం చైర్మన్ భాష్యం రామకృష్ణ శుక్రవారం భాష్యం మెయిన్ క్యాంపస్‌లో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ అబాకస్ పోటీల్లో 30 దేశాల నుండి 6వేల మంది పాల్గొన్నారని, గుంటూరు నుండి యూసిమాస్ అబాకస్ ఇన్‌స్టిట్యూట్ నుండి పాల్గొన్న భాష్యం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు బి.రేహశ్రీ జెడ్ కేటగిరీలో మొదటి రన్నరప్‌గా, కె.నాగఅద్వైత్ (1వ తరగతి) మొదటి రన్నరప్‌గా నిలిచాడన్నారు. ఎం.తనీష్‌రెడ్డి ఎ-2 కేటగిరీలో మొదటి రన్నరప్‌గా, ఎస్.పర్ణిత ఎ-2 కేటగిరీలో రెండో రన్నరప్‌గా నిలిచారన్నారు. అదే విధంగా భాష్యం మెయిన్ క్యాంపస్ విద్యార్థులు టి.భువనేష్, టి.రోహితప్రియ మూడో బహుమతి అందుకున్నట్లు రామకృష్ణ తెలిపారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి



గుండిమెడలో



పెదనందిపాడులో

నాగార్జున యూనివర్సిటీలో



ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటు సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం తాడేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, కెవిపిఎస్ నాయకులు అంబేద్కర్ ఫోటోలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా, రాజ్యాంగ విరుద్ధంగా పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి నియంతృత్వ పరిపాలన సాగిస్తుందని ఆయన మండిపడ్డారు. తక్షణమే కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కెవిపిస్ నాయకులు పల్లె కృష్ణ, నాగ పోగు విజయరాజు, గుడివాడ సామ్యవాదం, దేవదాసు, జి నాగేశ్వరరావు, హెూచ్మేన్, అంజి, రామారావు, గుండి మెడ సురేష్, బి ఇస్సాక్, వెంకట్రావు, జెట్టి రామారావు, జెట్టి సురేష్, కుమార్, చిన్న మరియదాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి, పెదనందిపాడు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మీద రాజ్యసభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పెదనందిపాడు సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో, పెదనందిపాడు లోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి, షేక్ షమీ, నల్లమోతు రాజేంద్ర, పోపూరి సుధీర్ పాల్గొన్నారు.


ప్రజాశక్తి -దుగ్గిరాల : అమిత్ షా అంబేద్కర్ పై అహంకారంతో మాట్లాడిన మాటలను నిరసిస్తూ దుగ్గిరాల పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, వ్యకాస ఆధ్వర్యలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజ, నాయకులు జి. శ్రీనివాసరావు ఏ సాంబయ్య సిహెచ్. రాజశేఖర్ వి.కమలాకర్ రావు పి. సిరాజు ఎం.కోటేశ్వరరావు,వి. పంతులు వి. నగేష్ కుమార్ ఎం.గోపాల్ కృష్ణ, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఎఎన్‌యు : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటులో కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో అంబేద్కర్ వాదులు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ మాకు దేవుడు అంటూ ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ క్రమంలో అంబేద్కర్ను తక్కువ చేసి మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని భారత రాజ్యాంగం వలనే ఇప్పుడున్న అనేకమంది మంత్రులు, ప్రధానులు, రాష్ట్రపతులు వంటి ఉన్నత పదవులు అధిరోహించారని పేర్కొన్నారు. మహెూన్నత వ్యక్తిని, ఆయన కీర్తి ప్రతిష్టలను దిగజార్చే విధంగా మరొకసారి వ్యాఖ్యలు చేయొద్దని హితవు పలికారు.

ప్రజాశక్తి - మంగళగిరి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మంగళగిరి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు.కార్యక్రమంలో మంగళగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే జీవన్ సాగర్ నాయకులు కే పున్నారావు, గోల్డ్ సాంబశివరావు, జె శారద, పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేసి, అంబేద్కర్ విగ్రహం వద్ద క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. శుక్రవారం మంగళగిరి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, మానికొండ శ్రీధర్ మాదిగ, గుండాల ఆనంద్ మాదిగ, పానుగంటి సాలెం రాజు మాదిగ, చిలువూరు నాగరాజు మాదిగ, కారుమూరి బెర్నడ్ మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, కే నవీన్ మాదిగ, శ్రీనివాసరావు మాదిగ, కే శేఖర్ మాదిగ, సిద్దెల ఇజ్రాయిల్ మాదిగ, డి బాబురావు మాదిగ, ఎన్ జయరాజ్ మాదిగ పాల్గొన్నారు.



తోపుడుబండ్లు పంపిణీ చేస్తున్న జొన్నలగడ్డ కిరణ్ కుమార్,తదితరులు

చిరు వ్యాపారులకు చేయూత

తోపుడు బండ్లు అందజేసిన టిడిపి నాయకులు జొన్నలగడ్డ

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల టిడిపి మాజీ అధ్యక్షులు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేశారు. కొంతకాలంగా పేదలకు ఆర్థికంగా తోడ్పాటును అందించే ప్రక్రియలో భాగంగా ఆయన టిఫిన్ బండ్లు, ఇస్త్రీ బండ్లు అందిస్తున్నారు. శుక్రవారం తుళ్లూరు, ఐనవోలు తదితర గ్రామాలకు చెందిన చిరువ్యాపారులకు కొన్ని బండ్లు అందజేశారు. ఇప్పటివరకు కిరణ్ కుమార్ ఆర్థిక చేయూతతో రూ 23 లక్షల 70 వేల వ్యయంతో 103 బండ్లు పంపిణీ జరిగింది. మరికొన్ని బండ్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. మంత్రి నారా లోకేష్, ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ స్ఫూర్తితో ఖర్చుకు వెరవక తోపుడు బండ్లు అందిస్తున్నట్లు కిరణ్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జమ్ముల అనిల్ కుమార్,హరికిరణ్,ప్రదీప్,జొన్నలగడ్డ మధు, కొమ్మినేని రమేష్,రాయపాటి శ్రీకాంత్,జెట్టి రమేష్ పాల్గొన్నారు.

కోవెలమూడి రవీంద్రకు పితృవియోగం

సిఎం చంద్రబాబు సంతాపం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి సీనియర్ నాయకుడు కోవెలమూడి రవీంద్ర తండ్రి నారాయణరావు శుక్రవారం పుటపర్తిలో మృతి చెందారు. గత కొంతకాలంగా పుటపర్తి సత్యసాయి ఆస్పత్రిలోనే ఆయన చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. నారాయణ రావు మృతికి పలువురు టిడిపి నాయకులు సంతాపం తెలిపారు. అలాగే నారాయణరావు మృతికి సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. తనకు ఎంతో సుపరిచితులైన నారాయణరావు మరణ వార్త తనను ఆవేదనకు గురి చేసిందన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కోవెలమూడి రవీంద్ర కుటుంబానికి సీఎం తన సానుభూతిని ప్రకటించారు.

ఇద్దరు నేతలకు సాగర్ ప్రాజెక్టు ఛైర్మన్ పదవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఛైర్మన్ పదవి పై తెలుగుదేశం నేతల పోటీ ఏర్పడింది. శనివారం ప్రాజెక్టు కమిటీలకు ఎన్నిక జరగనుంది. సాగర్ కుడికాలువకు, కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీలకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకోనున్నారు. సాగర్ ప్రాజెక్టుపై టిడిపిలో ఏర్పడిన పోటీకి సంబంధించిన పంచాయతీ టిడిపి కేంద్ర కార్యాలయానికి చేరింది. దీంతో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ జోక్యం చేసుకుని రాజీచేశారు. గురజాల నియోజకవర్గం కు చెందిన కాంతారావు కు తొలి రెండు సంవత్సరాలు ఈ పదవి తీసుకోవాలని వారు ప్రతిపాదించారు. చివరి మూడు సంవత్సరాలు సత్తెనపల్లి నియోజకవర్గంకు చెందిన గొగినేని కోటేశ్వరరావుకు ఇస్తామని తెలిపారు. పదవి పంపకం విషయంలో జిల్లా నేతల మధ్య సయోధ్య కుదిర్చారు. పదవి పంపకం విషయాన్ని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ కు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు పల్లా శ్రీనివాస్ ఫోన్లో తెలియజేశారు. కృష్ణాడెల్టాకు సంబంధించి పలువురు నేతలు పోటీ పడుతుండటంతో శుక్రవారం రాత్రి వరకు ఇంకా ఎవ్వరినీ ఖరారు చేయలేదు. రేపల్లె నియోజకవర్గానికి చెందిన మురళీధరరావు పేరును పార్టీ అధిష్టానవర్గం పరిశీలిస్తున్నట్టు తెలిసింది. బాపట్ల జిల్లాకు చెందిన నేతల నుంచి పోటీ ఎక్కువగా ఉంది. దీంతో గుంటూరు జిల్లా వారు కొంత వెనక్కితగ్గారని చెబుతున్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు నిర్వహించిన జాబ్ మేళాకు 120మంది హాజరయ్యారని పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు తెలిపారు. నాలుగు కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరయ్యారని చెప్పారు. 45 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న యువతీ, యువకులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్‌లో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యోగ కల్పన అధికారి ఎం.రవీంద్రనాయక్, పిడుగురాళ్ల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్, డి.జానీబాషా, ఎ.రమ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

దుర్గి మండలం ఆత్మకూరు గ్రామంలోని 650 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువు నీటిని ప్రణాళిక ప్రకారం గ్రామస్తులకు, రైతులకు అందివ్వాలని మాచర్ల నియోజకవర్గ టిడిపి నాయకులు, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు కోరారు. మాచర్ల నియోజకవర్గంలోనే అతిపెద్ద ఆత్మకూరు చెరువుకు పోలేపల్లి గ్రామానికి చెందిన భూసాని నాగరాజు నీటి సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ.. చెరువు నీరు వృథాగా పోకుండా కట్ట పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నీటి బొట్టూ పంట పొలాలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి మాజీ సర్పంచ్ భూసాని మల్లయ్య, వెంకటరెడ్డి, అనంతరామయ్య, తిక్కా కొండలు ,బొట్టు కోటేశ్వరావు, దుర్వాకుల ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మహిళల స్వయం సమృద్ధే ఇన్నర్‌వీల్ క్లబ్ లక్ష్యం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని చిలకలూరిపేట ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఆరుగురు పేద మహిళలకు జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సరోజిని మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం.. తద్వారా సమాజం అన్ని విధాలా ప్రగతి సాధిస్తుందని వెల్లడించారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్నదే ఇన్నర్‌వీల్ క్లబ్ లక్ష్యమని, ఇందులో భాగంగానే క్లబ్ తరపున అనేక కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. క్లబ్ పూర్వ అధ్యక్షురాలు పల్లపోతుల విజయలక్ష్మి, పోతినేని పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు త్వరితగతిన పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. సత్తెనపల్లి మండలం భగబండలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించి అర్జీలే వస్తున్నాయని అన్నారు. తీసుకున్న ప్రతి అర్జీకి రసీదు తప్పనిసరిగా అందజేయాలన్నారు. భూ సమస్యలపై రైతుల్లో ఆందోళన ఉంటుందని, దానిని తగ్గించి సావధానంగా సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. అవసరమైతే ఇరు వర్గాలతో చర్చించి పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రమాకాంత్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

సత్తెనపల్లి మండల పరిధిలోని వెన్నదేవి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ అరుణ్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేస్తున్నారా, లేదానని ఆరా తీశారు. పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందేలా చూడాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద క్యాటిల్ షెడ్లను, సత్తెనపల్లిలోని సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, తహసీల్దార్ చక్రవర్తి, ఎంపీడీవో బి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్

పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి : ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేసి.. బాధితులకు న్యాయమైన పరిష్కార మార్గం చూపాలని పల్నాడు జిల్లా ఎస్.పి కె.శ్రీనివాసరావు సిబ్బందిని ఆదేశించారు. పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లను ఆశ్రయించే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సున్నితమైన భాషతో మాట్లాడాలని తెలిపారు. వారితో మమేకమై సమస్యలను ఓపికగా వినాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) జెవి.సంతోష్, సిసిఎస్ అడిషనల్ ఎస్పీలక్ష్మీపతి, ఏఆర్ అడిషనల్ ఎస్పీ వి.సత్తిరాజు, నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల డిఎస్.పిలు కె.నాగేశ్వరరావు, ఎం.హనుమంతరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



మూడేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి ఐదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని లూటీ చేశారని.. 11 సీట్లకు పడిపోవడానికి కారణాలు విశ్లేషించుకోకుండా అనవసరంగా కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. టిడిపి పల్నాడు జిల్లా కార్యాలయంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినాన్ని కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జివిఎస్ ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా సమగ్రాభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎంపి లావు కృష్ణ దేవరాయలు చిత్తశుద్ధితో ఉన్నారని తెలిపారు. పల్నాడు ప్రజల కలగా ఉన్న వరికపూడిశెల ప్రాజెక్టు, గోదావరి పెన్నా అనుసంధాన పనులను రానున్న మూడేళ్లలో పూర్తి చేసి పల్నాడు ప్రాంతం పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



500 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - మాచర్ల

వైద్య సదుపాయం లేనటువంటి సుదూర ప్రాంతమైన దుర్గి మండలం నెహ్రూనగర్ తండాలో అక్కడి గ్రామస్తుల అభ్యర్థన మేరకు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల, రంగమ్మ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ మూఢావత్ సౌమ్యబాయి, దశరథ్ చౌహాన్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 500 మందికిపైగా వైద్య సహాయం అందించి, సుమారు రూ.50 వేల విలువ చేసే మందులను ఉచితంగా అందించారు. ఈ గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయడం తమకు ఎంతో తృప్తినిచ్చిందని సీనియర్ వైద్యులు, రోటరీ జిల్లా 3150 డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య తెలిపారు. వైద్యశిబిరం ఏర్పాటులో సహకరించిన రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మి, తుమ్మల రాధలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నిస్వార్థ సేవ అభినందనీయం

ప్రజాశక్తి - యడ్లపాడు

పేదలకు నిస్వార్థ సేవ చేయడం అభినందనీయమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని సంగం గోపాలపురం గ్రామంలో సూఫీ గురువు హజరత్ సైలాని, నక్ష్ బన్ దీయ బాబా రహమతుల్లా అలైహి సూఫిద్యాస ఆశ్రమం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక దువా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిరుపేదలకు అన్నదానంతోపాటు, దుప్పట్లు పంపిణీ చేశారు.

నేడు అచ్చంపేటలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-అచ్చంపేట

అచ్చంపేట సచివాలయం-2లో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దారు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సచివాలయం 1, 2 పరిధిలో గల చామరు రెవెన్యూలో భూ సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

భూ సమస్యల పరిష్కారమే సదస్సుల ధ్యేయం

ప్రజాశక్తి -దాచేపల్లి

భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కుటుంబరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని అలుగుమెల్లిపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శరత్, వీఆర్వో రమేష్‌తోపాటు నాయకులు వేముల తిరుమల కుమార్, నర్రా పుల్లయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు ఎలవర్తిపాటి షేక్ జైబున్ బీ అన్నారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం హౌస్ హోల్డ్ జియో ట్యాగ్ సర్వే, మిస్సింగ్ సిటిజన్ లను హౌస్ హోల్డ్ లకు యాడ్ చేయడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఎంపిడిఒ బండి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల డీఆర్‌డిఎ కార్యాలయంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తహసీల్దార్ బి.నిర్మల, ఎంపీడీవో కె.వ్యాధ్యాబాబు, డిఆర్ డిఎ జిల్లా ఉన్నతి కో-ఆర్డినేటర్ జీవన్, డిఆర్‌డిఎ ఎపిఎం సోమశేఖర్, నరసరావుపేట ఎపిఒ భరత్, మాజీ ఎంపిపి మొండితోక రామారావు, టిడిపి మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, మండల నాయకులు మాదినేని శ్రీనివాసరావు, కొత్తపల్లి జయ, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

కార్స్ పాఠశాలలో..

పిడుగురాళ్ల : పట్టణంలోని లెనిన్‌నగర్‌లో ఉన్న కార్స్ పాఠశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గొంట్ల శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు మస్తాన్, నాయకులు సైదా ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పేదలకు విద్యను అందించడంలో కార్స్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థి దశ నుంచే పిల్లలకు కుల, మత భేదాలు లేకుండా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పాఠశాలకు రూ.5 వేలు సహాయం అందించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాఠశాల డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్‌నాథ్, కార్యదర్శి, కరస్పాండెంట్ సత్యవాణి, ఇన్‌ఛార్జి ఆర్.అనిత తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ చిన్నారుల నడుమ క్రిస్మస్ వేడుకలు

యడ్లపాడు : లింగారావుపాలెం అంగన్వాడీ కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు టి.పున్నమ్మ, టి.సుధారాణి, స్థానికులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో వేడుకలు

పిహెచ్‌సిలో వేడుకలు

అచ్చంపేట : అచ్చంపేట మండల పరిధిలోని పిహెచ్‌సిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రముఖ వైద్యులు డాక్టర్ మధుసూదనరావు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మాదిపాడు గ్రామంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో టిడిపి మండల కన్వీనర్ నందిగామ ఆశీర్వాదం పాల్గొని, సాగునీటి వినియోగాల సంఘం అధ్యక్షుడు పసుపులేటి పాపిరెడ్డిను అభినందించారు.



ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

రెవెన్యూ సదస్సులో సీపీఎం వినతి

ప్రజాశక్తి-పెదనందిపాడు

గత ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలలో తక్షణమే మౌలిక వసతులు కల్పించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం పెదనందిపాడులో జరిగిన రెవెన్యూ సదస్సులో సిపిఎం ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ పి.శంకర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. రెవెన్యూ సమస్యలపై వచ్చిన వినతులను వెనువెంటనే పరిష్కరించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, రైతు సంఘం నాయకులు పోపూరి సుధీర్ తదితరులు ఉన్నారు.



వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-మంగళగిరి

వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కేకే మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దరియావలి అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని పాఠశాలలో వినియోగదారుల రక్షణ చట్టం-2019పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారుల మోసపూరిత ప్రకటనలు, విధానాలను తిప్పికొట్టే విధంగా ఉండాలన్నారు. ఎమ్మార్పీ కన్నా అధిక ధర చెల్లించరాదని.. వస్తువు పరిమాణం, నాణ్యత, ధర విషయంలో రాజీ పడరాదని చెప్పారు. వినియోగదారులకు సమస్య ఏర్పడినప్పుడు న్యాయం కోసం వినియోదారుల కమిషన్ లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.



హెల్మెట్ ధరించు.. క్షేమంగా గమ్యం చేరు!

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

వాహనదారులు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరాలని రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మంగళగిరి ఎన్ఆర్ఐ వై జంక్షన్ వద్ద వాహనదారులు హెల్మెట్ ధరించాలని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వై జంక్షన్ వద్ద వినూత్నంగా వినాయకుడు, యమధర్మరాజు వేషధారణలతో వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై వెంకట్ మాట్లాడుతూ వాహనదారులకు భద్రతపరమైన సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్, రమేష్, శ్రీనివాసరావు, కానిస్టేబుల్ శ్యామ్, రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్ అవర్‌లో రూ .45 వేలు ఇంజక్షన్ ఉచితం

మాదాల గోవర్ధన రావు చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

30 లక్షల మందికి క్యాన్సర్ పరీక్షలు - వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజాశక్తి-తాడేపల్లి



మాదాల గోవర్ధన్ రావు చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కొనియాడా రూ . రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ప్రకటించారు. రాజధాని ముఖద్వారం ఉండవల్లి దేవుడి మన్యం గ్రౌండ్లో నారా లోకేష్ స్ఫూర్తితో మాదాల గోవర్ధన రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాటూరి మెడికల్ కళాశాల ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం, మొబైల్ వాహనంలోని ల్యాబ్ ను పరిశీలించి పేదలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యతో పాటు వైద్యానికి సమానంగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. మొబైల్ మెడికల్ వాహనం ద్వారా అధునాతన మరియు కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో వైద్యం ఉచితంగా అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల బృందానికి అభినందనలు తెలిపారు. సామాజిక స్పృహతో ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గుండె జబ్బులకు గురైన వారికి గోల్డెన్ అవర్ లో రూ.45 వేల విలువచేసే ఇంజక్షన్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ రోగులకు రూ.19 వేల కోట్లను కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు వెచ్చించిదని తెలిపారు. కార్యక్రమంలో కాటూరి మెడికల్ కాలేజీ డిన్ వరప్రసాద్, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, తెలుగు రైతు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు కల్లం రాజశేఖర్ రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్ష కార్యదర్శులు కొన్ని శేషు, అమరసుబ్బారావు, గార గాదె బసివి రెడ్డి, దాసరి కష్ణ,జనసేన జొన్న రాజేష్ పలువురు మండల గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నిర్మల ఫార్మసీలో ఘనంగా సెమి క్రిస్మస్

- సాటివారి పట్ల ప్రేమ, దయతో ఉండాలి
- రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ అందరూ అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి సమీపం ఆత్మకూరులోని నిర్మల ఫార్మశీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, కేక్ కట్ చేసి, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, శాంతిని కలిగి ఉండాలనే జీసస్ బోధించారని తెలిపారు. 2019 నుంచి మంగళగిరిలో తన ప్రయాణాన్ని ప్రారంభించానని, అప్పటి ఎన్నికల్లో ఓటమి చెందానని గుర్తు చేశారు. ఓటమి నుంచే పాఠాలు నేర్చుకున్నానని తెలిపారు. ఎన్ని ఓటములు ఎదురైనా మనోధైర్యాన్ని కోల్పోరాదని, వైఫల్యం విజయానికి సోపానమని చెప్పారు. మన గురించి కాకుండా సమాజం కోసం ఆలోచించాలని తెలిపారు. వందేళ్ల స్వతంత్ర భారత్ దిశగా పయనిస్తున్న సమయంలో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, ఇందుకు యువత తమవంతు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అకడమిక్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫాదర్, ఆంధ్ర లయోల కాలేజీ డైరెక్టర్ బాల బొల్లినేని, రివరెండ్ సిస్టర్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ యు.షౌరీలు, రివరెండ్ సిస్టర్, కళాశాల కరస్పాండెంట్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాములరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పష్టమైన ఆర్థిక నివేదికలతోనే సంస్థల అభివృద్ధి

- వీసీ ఆచార్య గంగాధరరావు


ప్రజాశక్తి - ఎఎన్‌యు



స్పష్టమైన ఆర్థిక నివేదికలతోనే సంస్థల అభివృద్ధి సాధ్యపడుతుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధర్‌రావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం అసోసియేషన్ ఆఫ్ సర్టిఫైడ్ చార్టెడ్ అకౌంటెన్సీ, ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ స్టాండర్డ్స్ అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక నివేదికలు, ఆదాయ వ్యయాలను అంచనా వేసుకొని, మార్కెట్‌కు అనుగుణంగా మార్పులు చేర్పులు చేయగలిగినప్పుడే ఆయా సంస్థల మనుగడ కొనసాగుతుందని తెలిపారు. ఇటువంటి అంశాలపై కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులు లోతైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. నిపుణులు అందించే వివరాలను అందిపుచ్చుకొని జ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. భారతీయ విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా అకౌంటింగ్ విభాగాలతోపాటు, అనేక రంగాలలో ఉజ్వల భవిష్యత్తు ఉందని చెప్పారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్, ముంబైకి చెందిన ఏసీ సీఏ ప్రతినిధి జహీర్. సయ్యద్, చెన్నైకు చెందిన అసోసియేషన్ ఆఫ్ సర్టిఫైడ్ చార్టెడ్ అకౌంటెన్సీ ప్రతినిధి రాయిస్టన్ ఎబినేజర్, కామర్స్ విభాగాధిపతి ఆచార్య రామినేని శివరాం ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

పతక విజేతకు సత్కారం

ప్రజాశక్తి-మంగళగిరి



గత నవంబర్ నెలలో థాయిలాండ్‌లో నిర్వహించిన "వరల్డ్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్" లో బంగారు పతకం సాధించిన ఏటుకూరు గ్రామానికి చెందిన రవికుమార్‌ను శుక్రవారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఏపీ మెడికల్ సర్వీసెస్, ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ సిరిగిరి శ్రీనివాసరావు, 31వ డివిజన్ అధ్యక్షులు మధులాల్ , తాడేపల్లి మండల యువజన అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో 62 దరఖాస్తులు

ప్రజాశక్తి-చేబ్రోలు

మండలంలోని శేకూరు, శలపాడు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 62 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కె.శ్రీనివాస శర్మ తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, 1బి, అడంగల్‌కు సంబంధించి 43 అర్జీలు, సర్వే సమస్యలపై 19 దరఖాస్తులు అందాయని తెలిపారు. 30 నుంచి 40 రోజుల పని దినాలలో సమస్యలను పరిష్కరించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బి.శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మైలా రామరాజు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి



తాడేపల్లి పట్టణంలో శుక్రవారం పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టిడిపి నాయకులు అందజేశారు. ఒకటో వార్డులో కొక్కిలిగడ్డ కనకదుర్గకు రూ.1,05,343లు, 13వ వార్డుకు చెందిన జి.అలేఖ్యకు రూ.18,819 మొత్తాన్ని చెక్కుల రూపంలో నాయకులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి ధారదాసు, భాస్కర్, ఎస్.కె నాగుల్ మీరా, మలయాద్రి రెడ్డి, వెంకట్ రెడ్డి, కుమార్, విజయ, ఎస్‌కే చాంద్, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



'అరవింద'లో క్రీడా సంబరాలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్లో క్రీడా సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాపులర్ షూస్ డైరెక్టర్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు చుక్కపల్లి అరుణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యలో క్రీడలు కూడా ఒక భాగమేనని.. మనలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి సాధన చేయాలని సూచించారు. అరవింద హైస్కూల్ డైరెక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటే క్రీడల పట్ల తమకున్న నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని చెప్పారు. అనంతరం వివిధ రకాల క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు ధ్రువపత్రాలు, పతకాలు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అరవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నాగార్జున యూనివర్సిటీకి డీజీపీ రాక..

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి) సిహెచ్ ద్వారకా తిరుమలరావు శనివారం రానున్నారు. వర్సిటీ డైక్మన్ ఆడిటోరియంలో ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాల విద్యార్థులకు ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమలరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

చలపతి ఫార్మసీలో రేపు చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి-గుంటూరు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

లాంలోని చలపతి ఫార్మసీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ చెస్అసోసియేషన్, ఆనంద్ చెస్‌వింగ్స్ గుంటూరు సంయుక్తంగా కలసి ఈనెల 22వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ ఓపెన్‌చెస్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. శుక్రవారం టోర్నమెంట్‌కు సంబంధించిన గోడప్రతులను కళాశాలలో ప్రిన్సిపాల్ రామారావు, ఆనంద్ చెస్ వింగ్స్ డైరెక్టర్ సీఎం గోపీనాథ్ ఆవిష్కరించారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు రూ.1,55,000నగదు బహుమతులు అందచేస్తారని, కావున పాల్గొనే వారు శనివారం సాయంత్రంలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇతర వివరాల కోసం 9703049378గానీ, 93913 39343 నెంబర్లలో సంప్రదించాలన్నారు.



క్రీడాకారుల్ని పరిచయం చేసుకుంటున్న బోడపాటి తేజస్విని

హిందూ ఇంజినీరింగ్ కాలేజీలో క్రీడోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో 60 శాతం పైగా ఉన్న యువత, విద్యార్థులు అగ్ర భారత, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అకుంఠిత దీక్షతో పాలుపంచుకోవాలని అందుకు క్రీడలు, సాంస్కృతిక అంశాలు ఎంతో దోహదం చేస్తాయని రాష్ట్ర సజనాత్మకత, సాంస్కృతిక విభాగాల కమిషన్ చైర్ పర్సన్ బోడపాటి తేజస్విని పేర్కొన్నారు. స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ కాలేజ్ ఇంజినీరింగ్ కాలేజీలో రెండ్రోజుల రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు 'ఆదర్శ్ 2024 స్పోర్ట్స్ ఫర్ హార్మనీ' పేరుతో కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. జాతీయ, క్రీడోత్సవ పతాకాలు ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించి పావురాలను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో తేజస్విని మాట్లాడుతూ క్రీడాకారులు, యువతరం డాక్టర్ అబ్దుల్ కలాం, సచిన్ టెండూల్కర్, పీవీ సింధు, హారిక లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. క్రీడలలో గెలుపోటములు ఆస్వాదించాలన్నారు. తేజస్విని బాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించి స్వయంగా ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ కె.వి.ఎస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఘనత వహించిన రమణ రావు, ఎమ్మెస్ కే ప్రసాద్ లాంటి జాతీయస్థాయి క్రీడాకారులు హిందూ విద్యా సంస్థలలో పూర్వ విద్యార్థులేనన్నారు. కళాశాల కార్యదర్శి చెరువు రామకష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న క్రీడోత్సవాలకు 25 కళాశాలల నుండి 500 మంది ఉత్సాహంగా పాల్గొంటున్నారని వారికి అభినందనలు తెలియజేశారు.సభకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.ఐజక్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ వజ్రాల నర్సిరెడ్డి, డాక్టర్ కొల్లా సుస్మితా చౌదరి, ఫిజికల్ డైరెక్టర్ కోసూరి రవి తదితరులు పాల్గొన్నారు



వేడుకల్లో పాల్గొన్న కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు

వివిఐటిలో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు





వివా, వివిఐటి సంస్థల్లో శుక్రవారం సెమీక్రిస్మస్‌వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీస్తు గీతాలాపన, నృత్యాలు అలరించాయి. శాంతాక్లాజ్ రూపంలో విద్యార్థులు సందడి చేశారు.శాంతాక్లాజ్‌లు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. క్రీస్తు జననాన్ని పురస్కరించుకొని కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వాసిరెడ్డి అరుణప్రియ దంపతులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కోపం, ద్వేషం, యుద్ధం, వ్యసనాలను దూరం చేసి, ప్రేమ ఆప్యాయత, కరుణ, శాంతిని ప్రపంచానికి అందచేయటానికి యేసు జన్మించాడని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సువార్త బోధకుడు ప్రవీణ్‌కుమార్ క్రీస్తు సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో వివిఐటి కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లిఖార్జున్‌రెడ్డి, వివా గుంటూరు క్యాంపస్ హెడ్ యం.వేదవాణి, వివా డైరెక్టర్ ఎల్.టి.కమాండర్ కె.ఎల్.రావు, వివా ప్రిన్సిపాల్ సరళ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం మద్దతు కోరిన కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి 2025 మార్చిలో జరగబోయే ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జి.ప్రభుదాసును కలిసి కోరారు. గత 15 సంవత్సరాలుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ప్రయోజనాల కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొని ప్రభుత్వానికి అనేక ప్రతిపాదనలు చేశానని చెప్పారు. 12వ వేతన సంఘం నియామకం కోసం, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం కోసం, పెన్షనర్లకు రావాల్సిన బకాయిల కోసం కృషి చేస్తానని చెప్పారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి నిజాయితీగా పనిచేస్తానని, పెన్షనర్లు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు.



రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు లేఖ అందచేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

రాజధాని పారిశుధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాన్ని తక్షణమే చెల్లించాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి అధికారులను కోరారు .ఈ మేరకు శుక్రవారం సిఆర్‌డిఎ గ్రీవెన్స్ లో అదనపు కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ కు వినతిపత్రం కార్మికులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఇప్పటివరకు నవంబర్ నెల జీతం చెల్లించకపోవడంతో కార్మికులు క్రిస్టమస్ పండుగను ఎలా జరుపుకోవాలన్న మీ మాంసలో పడ్డారని అన్నారు. కార్మికులకు జీతాల చెల్లింపు విషయంలో కాంట్రాక్ట్ ఏజెన్సీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, సకాలంలో జీతాలు చెల్లించకుండా, కార్మికుల కుటుంబాలను ఆర్థిక సమస్యలకు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏజెన్సీ నిర్వాహకులపై సి ఆర్ డి ఎ అధికారులు చర్యలు తీసుకొని, బాధ్యులను బ్లాక్ లిస్టులో పెట్టాలని రవి డిమాండ్ చేశారు. అదనపు కమిషనర్ కార్మికుల జీతాల చెల్లింపు వ్యవహారంపై సానుకూలంగా స్పందించారని రవి చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు లేళ్ల సుఖవేణి, మేరీ సిఐటియు నాయకులు పేరం బాబురావు ఉన్నారు.

సిఆర్‌డిఎ గ్రీవెన్స్‌లో అధికారులకు కార్మిక సంఘం వినతి



సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఎం రవి, పారిశుధ్య కార్మికులు

సమస్యల సత్వర పరిష్కార వేదిక గ్రీవెన్స్ డే

ప్రతి శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్ డే సమస్యల సత్వర పరిష్కార వేదికని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ అన్నారు. అమరావతి రాజధాని పరిధిలోని తుళ్లూరు సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రీవెన్స్ డే జరుగుతుందని రైతులు, రైతు కూలీలు, అసైన్డ్ రైతులు సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని అన్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించడం, మరికొన్నింటిని కొద్ది రోజుల్లోనే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలివ్వడం జరుగుతోందని ఆయన చెప్పారు. కాగా శుక్రవారం గ్రీవెన్స్ డే లో రాజధాని గ్రామాల నుంచి భూమి వ్యవహారాలకు సంబంధించిన అర్జీలు 45, సామాజిక అభివృద్ధికి1, ప్రణాళికా విభాగంకు 3 అర్జీలు అందా యి. గ్రీవెన్స్ డే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జి భీమారావు, జి రవీంద్ర,ఎ జి చిన్ని కృష్ణ, పి పద్మావతి,కె ఎస్ భాగ్య రేఖ, బి హుస్సేన్ సాహెబ్,కె స్వర్ణ మేరి, బి శ్రీనివాస్ నాయక్,ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ జిపి రామ కష్ణన్,డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ఉన్న ప్రదేశాలను గుర్తించాలి

- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామ, మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలత విస్తృత స్థాయిలో తనిఖీలు చేసి, ఐదు హెక్టార్లు పైబడి నాణ్యమైన ఇసుక కలిగిన ప్రదేశాలను గుర్తించి వెంటనే వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లో కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ ఎ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సింహాతో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టా భూముల్లో ఇసుక మేటల తొలగింపు విషయమై కొల్లిపర తహశీల్దార్‌కు నిర్దిష్టమైన సూచనలు చేస్తూ ఖచ్చితమైన పట్టాదారు పాసుపుస్తక వివరాలు అందుబాటులో వున్న ప్రదేశాలకు మాత్రమే ప్రతిపాదనలు పంపాలని, మిగిలిన దరఖాస్తులపై సమగ్ర విచారణ జరిపి లిటీగేషన్‌కు ఆస్కారం లేకుండా ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. జిల్లాలో అవసరమైన మేరకు ఇసుకను అందుబాటులో వుంచేందుకు అధికారులు సమిష్టిగా కషి చేయా లన్నారు. సమావేశంలో డిఆర్‌ఓ షేక్. ఖాజావలి, ఆర్డీవో కే.శ్రీనివాసరావు, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి డి. వెంకటసాయి, డిపిఒ బి. వి. నాగసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మెటీరియల్‌ను విడుదల చేస్తున్న హెచ్‌ఎం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

నూకవరపు నరసింహారావు (ఎన్.ఎన్. రావు) దశమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు నూకవరపు శ్రీకాంత్ ఆర్థిక సహ కారంతో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్‌ఎస్‌సి మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ అధ్యక్షత వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ మాజీ జిల్లా కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా చదవాలని, పాఠ్యాంశాలను అర్థం చేసుకొని చదవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి ఒక మైలు రాయి వంటిదని గుర్తుంచుకోవాలన్నారు. మెటీరి యల్‌ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి ప్రసాద్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వసుంధర, కాసు శాయమ్మ మున్సిపల్ స్కూల్ శికుర్, ఉపాధ్యాయులు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్, నాయకులు సుభాని తదితరులు పాల్గొన్నారు.

సుమేధా హైస్కూల్లో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలో అలరించారు. ఆదరణకర్త మినిస్ట్రీస్ ఫౌండర్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీస్తు జననం, క్రిస్మస్ ప్రాముఖ్యత తెలిపి సందేశం ఇచ్చారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సకల జీవమానవాళికి శాంతి సమాధానం, క్షమా, ప్రేమను పంచటానికి క్రీస్తు జననం జరిగిందని చెప్పారు. అనంతరం విద్యార్థులు క్రీస్తు జనన నృత్యరూపకాన్ని పాటలతో అలరించారు.



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, స్కూల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు